పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-జి.మాడుగుల: మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల యూనియన్ గౌరవ అధ్యక్షులుగా డి.విజయరాజు, అధ్యక్షులుగా ఆర్.రవిశాస్త్రి, ఉపాధ్యక్షులుగా జె.అచ్చింన్నాయుడు, ప్రధాన కార్యదర్శిగా కె.చిన్నం నాయుడు, జాయింట్ కార్యదర్శిగా కె.వెంకట్, ట్రెజరరీగా ఎన్. శ్రీనివాసరావు తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, జి.మాడుగుల మండలంలో పంచాయతీ, గ్రామాల అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

హాజరైన కార్యదర్శులు

మధ్యలో నిలిచిన పాఠశాల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

నిలిచిన పాఠశాల భవనం పనులు

ప్రజాశక్తి-జిమాడుగుల: మండలంలో కిల్లంకోట పంచాయతీ కే.బంధవీధి గ్రామంలో పాఠశాల భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పాఠశాల భవనం గతంలో మంజూరైంది. ఈ భవన నిర్మాణ పనులు మొండి గోడలతో వదిలేశారు. దీంతో, పాఠశాల భవనం లేకపోవడంతో వర్షాలకు తమ పిల్లలు విద్యకు దూరం అవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గుత్తేదారుడు పాఠశాల నిర్మాణ పనులు మధ్యలో నిలిపివేశారన్నారు. అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు.ప్రస్తుత పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సొంత గ్రామమైన కిల్లం కోట గ్రామానికి కూత వేటు దూరంలోనే కే బంధ వీధి వీధి గ్రామం ఉంది. నేటికీ పూర్తిస్థాయిలో పాఠశాల భవనం లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఈ సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తయ్యేటట్లు చూడాలని గ్రామస్తులు ఎంర్డిపల్లి సూరిబాబు, అనుగూరి రాజబాబు, ఎంర్డిపల్లి పండన్న, బుఠారి పండన్న, వెంబరీ సింహాచలం, నాగరాజు ఎంర్డుపల్లి కృష్ణారావు చిన్నారావు, కోరారు

నగదును ఇస్తున్న జెడ్‌పిటిసి గంగరాజు

అంబులెన్స్ మరమ్మతుకు సిపిఎం జెడ్‌పిటిసి గంగరాజు రూ.6 వేల వితరణ

ప్రజాశక్తి- అనంతగిరి:అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న అంబులెన్స్ మరమ్మతులకు స్ధానిక జెడ్పీటీసీ. దీసరి. గంగరాజు తన సొంత డబ్బులు ఆరు వేలు రూపాయలు స్థానిక వైద్య అధికారిణి జ్ఞానేశ్వరికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్ ఇందనంలో సమస్య తలెత్తి రోగులకు సమయంలో ఆసుపత్రికి చేర్చలేని పరిస్థితి ఏర్పడిందని, వైద్య అధికరణి తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీనికి స్పందిస్తూ తన సొంత నగదు మరమ్మతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వరమతులకు గురైన అంబులెన్స్ లను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిల్లో. మొస్య. పాస్టర్ సిహెచ్. నీలయ్య. గిరిజన సంఘం మండల కమిటీ నాయకులు ఎన్. సురేష్. ఎస్.అర్జున్.ఎం. రాజు.జి.నాగేశ్వరరావు. పాల్గొన్నారు.

నేటి నుంచి ఐటిడిఎ ఎదుట 48 గంటల ధర్నా

- గిరిజన స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్, 100 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-పాడేరు టౌన్: అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ఐటిడిఎ కార్యాలయం గేటు ఎదుట ఈనెల 21, 22 తేదీల్లో ఆదివాసి నిరుద్యోగుల సంఘం, ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ 48 గంటల ధర్నా నిర్వహించనుంది. ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సిలో ఆదివాసి ప్రాంతలోని పోస్టులు మినహాయించి, ప్రత్యేక డిఎస్సి ద్వారా ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ఆదివాసి ప్రాంతంలోని ఉద్యోగాలన్నీ ఆదివాసీలకే చెందేలా 100 శాతం ఉద్యోగ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి నిరుద్యోగుల సంఘం, ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో 48 గంటల ధర్నా జరగనుంది. జిఒ.3కి ప్రత్యామ్నాయంగా మరో జిఒను జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. 100 శాతం రిజర్వేషన్‌కు ప్రభుత్వం చూపించే ప్రత్యామ్నాయనికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేలా న్యాయపరమైన కసరత్తును ప్రభుత్వం పక్కాగా చేయాలని, పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. దీంతో ఈనెల 21, 22 తేదీల్లో పాడేరు ఐటిడిఎ గేటు ఎదుట 48 గంటల ధర్నా కార్యక్రమానికి పాడేరు ఏజెన్సీ నలుమూలల నుంచి ఆదివాసి యువత, నిరుద్యోగులు, విద్యార్థులు తరలి రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకులో జరిగిన సభలో చంద్రబాబు నాయుడు జిఒ.3పై మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే జిఒ.3కి ప్రత్యామ్నాయంగా మరో జిఒ తీసుకువస్తామన్నారు. ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమాలకు ప్రభుత్వం స్పందించి 100 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గిరిజన శాఖ మంత్రి, ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో ప్రకటించినప్పటికీ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందడంతో ఈ 48 గంటల ధర్నాకు పిలుపునిచ్చామని సంఘం నేతలు తెలిపారు. వివిధ ప్రజా, విద్యార్థి సంఘాలతో పాటు గిరిజన నిరుద్యోగులు 48 గంటల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసీలకు జరుగుతున్న నష్టంపై ఈ ధర్నాలో ఆదివాసి గిరిజన సంఘం, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, ప్రజా సంఘాల నేతలు ప్రసంగించనున్నారు. ఆదివాసీల ఉద్యోగాల రక్షణకు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరత, భవిష్యత్తులో ఆదివాసీ మనుగడకు జరిగే నష్టాలను ఈ ధర్నాలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ నాయకులు వివరించనున్నారు.

అదుపుతప్పిన టిప్పర్

ప్రజాశక్తి-జీకేవీధి: మండలంలో రింతాడ పంచాయతీ దుచ్చరపాలెంలో ఆదివారం బ్రిడ్జి వద్ద భారత్ బెంజ్ లారీ అదుపుతప్పి పాత బ్రిడ్జి వద్ద కు పడిపోయింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ కి చిన్నపాటి గాయం తగలింది.

ప్రమాదకరంగా పిల్లిగెడ్డ వంతెన

- నిలిచిన అప్రోచ్ రోడ్డు పనులు
- బురదమయంగా మారిన రహదారి
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు

బురదమయంగా మారిన పిల్లిగెడ్డ అప్రోచ్ రహదారి

పిల్లిగడ్డ వంతెన వద్ద కోతకు గురైన అప్రోచ్

ప్రజాశక్తి -సీలేరు

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు రెండు రాష్ట్రాల్లో కలుపుకుని వెళ్లే ప్రధాన రహదారి పిల్లిగెడ్డ వంతెన అప్రోచ్ రహదారి పనులు నిలిచిపోయాయి. సంబంధిత కాంట్రాక్టు పూర్తి చేయకపోవడంతో వాహనచోదకులు రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. జికె వీధి మండలం దుప్పిలివాడ పంచాయతీ పిల్లిగెడ్డ సమీపంలో వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కాంట్రాక్టర్‌కి పనులు అప్పగించింది. ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యాంగా వ్యవహరించి పనులు అసంపూర్తిగానే విడిచిపెట్టారు. ఈ వంతెనపై నుంచి ఆంధ్రా, ఒడిస్సా సరిహద్దు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్తగా వంతెన నిర్మించేందుకు గత ప్రభుత్వం మూడు కోట్లు మంజూరు చేసింది. గత ఏడాది సెప్టెంబర్ 8 న వచ్చిన వరదలకు ఈ వంతెన కొట్టుకుపోయింది. అప్పటికే వంతెన నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు పూర్తికాకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.కొత్త వంతెన ఇరువైపులా అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు మట్టితో తాత్కాలిక పనులు కాంట్రాక్టర్ నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకొని చేతులు దులుపుకున్నారు. వంతెన ఇరువైపులా శాశ్వత ప్రాతిపదికన రహదారి అప్రోచ్ పనులు నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోలేదు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు వంతెన ఇరువైపులా మట్టితో నిర్మించిన రహదారి బురదమయంగా మారి వాహనాలు బురదలో కూరుకుపోయి రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించేందుకు తీవ్ర అంతరాయం నెలకొంటోంది. మరోపక్క వంతెన ఇరువైపులా ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు భారీ వర్షాలకు కోతకు గురై ప్రమాదభరితంగా మారింది. ఈ మార్గంలో లోడుతో ఉన్న లారీలు వెళ్లేటప్పుడు, ఏ మాత్రం ఆదమరిచి ఉన్నా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. వంతెన వినియోగంలోకి తీసుకువచ్చి సుమారు 8 నెలలు గడుస్తున్నా అప్రోచ్ పనుల్లో జాప్యం జరుగుతుండడంతో ఇరు రాష్ట్రాల వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్ కు పనులు పూర్తి చేయించేందుకు ఆదేశించాలని కోరుతున్నారు.

డిప్యూటీ డైరెక్టర్ రజనిపై చర్యలు తీసుకోవాలి

దండకారణ్య విమోచన సమితి జిల్లా అధ్యక్షుడు మనోజ్‌కుమార్

ప్రజాశక్తి -సీలేరు: గిరిజన సంక్షేమశాఖ పాడేరు జిల్లా ఇన్‌చార్జి డిప్యూటి డైరక్టర్ రజని వాచ్‌మెన్ ఉదయ్‌ను పావులా వాడుకుని మిరియాలు, కాఫీ వ్యాపారం రొంపిలోకి దింపి అధికార దుర్వినియో గానికి పాల్పడిందని దండకారణ్య విమోచనసమితి జిల్లా అధ్యక్షుడు మనోజ్‌కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడుతూ డిటిడబ్ల్యూ రజని గిరి రైతుల నుంచి 74 లక్షలు విలువైన కాఫీ, మిరియాలు వాచ్‌మెన్ ఉదయ్‌ను మధ్యవర్తిత్వంతో కొనుగోలు చేసి సంబంధిత రైతులకు డబ్బులు ఇవ్వడం లేదని ఎగనామం పెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఉదయ్‌నున బలిచేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పాడేరులో విధులు నిర్వహించిన రజిని బదిలీ అయినప్పటికీ వెళ్లకుండా తాత్కారం చేస్తూ పై అధికారులతో ఇక్కడే ఉండేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. దండకారణ్య విమోచన సమితి నాయకులకు ఉదయ్ తన గోడు విన్నవించడంతో డిడి రజిని భాగోతం బయటపడిందని తెలిపారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారుల సమగ్రమైన విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మనోజ్‌కుమార్

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహన తనిఖీలు

ప్రజాశక్తి- కూనవరం: మండలంలోని జగ్గవరం క్రాస్‌రోడ్ వద్ద ఏటపాక సిఐ కన్నపరాజు ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్, హెల్మెట్ లేని వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతీఒక్కరూ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ దివ్య, కానిస్టేబుల్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మోటారు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి -వి.ఆర్‌పురం: మండలంలోని రేఖపల్లి పంచాయతీలో గల గొల్లగూడెం గ్రామంలో గత ఐదు రోజుల క్రితం మోటార్ పని చేయకపోవడంతో ప్రజలు తాగునీటికి నానా అవస్థలు పడ్డారని గొల్లగూడెం వార్డ్ మెంబర్లు కట్టం లక్ష్మి, సోలా కృష్ణవేణి సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా సర్పంచ్ సరోజినీ స్పందించి రెండు రోజుల్లోనే మోటర్ మరమ్మతులు చేయించి తాగునీరు అందించడం జరిగింది పంచాయతీలోని సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. గొల్లగూడెం గ్రామస్తులు సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబరు తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు ఆదినారాయణ తదితరులు

రోగులకు పాలు, పండ్ల పంపిణీ

ప్రజాశక్తి- కూనవరం: రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ జన్మదిన వేడుకలను కూనవరం మండల క్లస్టర్ ఇంచార్జి కొక్కిరేణి ఆదినారాయణ మాజీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పాలు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేసారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష నియోజకవర్గంను అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కూనవరం మండల టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జి కొక్కిరేణి ఆదినారాయణ కూనవరం మాజీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డిపాటి ప్రసాద్, కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ డైరెక్టర్ చదలవాడ శివకృష్ణ కో ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్‌కుమార్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, హాస్పిటల్ సూపరిండెంట్ మహేష్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహాల లభ్యం

ప్రజాశక్తి-కూనవరం : మండల కేంద్రంలో గుర్తు తెలియని రెండు మృతదేహాలను గుర్తించినట్టు సిఐ కన్నప్పరాజు తెలిపారు. ఎవరైనా గుర్తుపడితే స్థానిక పోలీస్‌స్టేషన్‌కి లేక తనకి నేరుగా తెలియ జేయాలన్నారు. ఒక మృత దేహం టేకులబోరు ఉదయభాస్కర్ కాలనీ ఎదురుగా ఉన్నా రోడ్డు పక్కన ఆటోలో విగతజీవిగా పడి ఉందని సుమారు 30 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉన్న పురుషుడని, ఇంకో మృతదేహం 50 నుండి 60 సంవత్సరాల వయసు ఉన్న పురుషుడని ఎత్తు 5 అడుగులు ఉంటుందని శబరి వరదలకు ఈ మృతదేహం కొట్టుకువచ్చిందని తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే కూనవరం 9490617851, సిఐ ఎటపాక 9490617848 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - వై.రామవరం : కాకినాడ అంజు కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా నేత్ర వైద్యశిబిరం సోమవారం నిర్వహిస్తామని అసుపత్రి మేనేజర్ సూర్యనారాయణ తెలిపారు. వైద్యపరీక్షలు చేయడమే కాకుండా అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తామని ఆపరేషన్ కోసం వచ్చేవారికి భోజన సదుపాయం, రవాణా సౌకర్యం, వసతి సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. శిబిరానికి వచ్చేవారు ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు, ఆధార్‌కార్డు ఒరిజినల్ కార్డు పాత రిపోర్ట్‌లు ఫోన్ నెంబర్ తెచ్చుకోవాలన్నారు. ఆపరేషన్‌కు వచ్చేవారు తల స్నానం చేసి ఉతికిన దుస్తులు వేసుకొని రావాలని మగవారు అయితే షేవింగ్ చేసుకుని రావాలని మూడు జతల దుస్తులు కూడా తమ వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.

జిల్లాలో 83,990 హెక్టార్ల ఖరీఫ్ సాగు లక్ష్యం

-238 మంది రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు- ఎరువులు, విత్తనాలు సిద్ధం

-ప్రజాశక్తితో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌బిఎస్.నంద్ వెల్లడి

ప్రజాశక్తి పాడేరు:- అల్లూరి జిల్లా జిల్లాలో 83వేల 990 హెక్టార్లలో ఖరీఫ్ పంటల సాగు లక్ష్యమని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి. ఎస్.నంద్ వెల్లడించారు. జిల్లాలో ఖరీఫ్ పంటల సాగు పై రైతులకు అందిస్తున్న కార్యక్రమాలపై ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపిన సమాచారం ఆయన మాటల్లోనే....

జిల్లాలో ఖరీఫ్ పంటల స్థితిగతులు?

జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులు ఖరీఫ్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. జూన్ లో 53శాతం లోటు వర్షపాతం నమోదయింది. రైతులు సాగు చేస్తున్న పంటల విస్తీర్ణాన్ని ఈ పంట ద్వారా నమోదు చేస్తున్నాం. జిల్లాలో నేటి వరకు వరి మొక్కజొన్న రాగులు వేరుశనగ తదితర పంటలు 2855 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు జరిగింది.

రైతుల తోడ్పాటు కార్యక్రమాలేమిటి?

రైతులకు వ్యవసాయ మెలకువలను అందించేందుకు జూన్ 15 నుంచి వారానికి రెండు రోజులు చొప్పున ప్రతి మంగళవారం బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పొలాలను గ్రామాలను సందర్శించి రైతులకు పంటల సాగులో మెలకువలను వివిధ పథకాలను గురించి వివరిస్తున్నాం వ్యవసాయ అధికారుల నేటి వరకు సుమారు 100 గ్రామాల్లో మూడువేల మంది రైతులను కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు అలాగే భూసార పరీక్షల నిర్వహణకు 79 90 మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నాం.

ఎరువులు విత్తనాలు పంపిణీ

జిల్లాలో ప్రస్తుతం 12 29 మెట్రిక్ టన్నుల యూరియా,ౕ 295 టన్నుల డిఏపి, 398 టన్నుల కాంప్లెక్స్, 122 టన్నుల పొటాష్, 66 టన్నుల సూపర్ ఫాస్పేట్, మొత్తం 2,112 టన్నుల ఎరువుల నిల్వలు సిద్ధం చేశాం. ఎప్పటికప్పుడు సమీక్షించి ఎరువుల సరఫరా చేస్తున్నాం మార్క్ ఫెడ్ లో 250 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఎరువుల వినియోగం 12 శాతం వరకు తగ్గించే లక్ష్యంతో పచ్చిరొట్ట పంటలు, ప్రకతి వ్యవసాయ, సేంద్రీయ వ్యవసాయాలను ప్రోత్సహిస్తున్నాం. అలాగే వరి విత్తనాలు 1047 క్వింటాళ్లు, వేరుశెనగ విత్తనాలు 500 క్వింటాళ్లు, పచ్చిరొట్ట విత్తనాలు 677 క్వింటాళ్లు, సరఫరా చేసాం...

రాయితీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ!

జిల్లాలోని 11 మండలాల్లో 238 మంది రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశాం. వీటి ద్వారా రైతులకు 1.12 కోట్ల విలువ గల రాయితీ రైతులకు కల్పించబడింది.

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మత్స్యలింగం

పాఠశాలల్లో తనిఖీ

ప్రజాశక్తి-పెదబయలు :పెదబయలు మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలికల 1, 2 పాఠశాలలను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో ఉన్న బాలికలు ప్రభుత్వ ఆసుపత్రికి సహాయకులు లేకుండా వెళ్లారన్న వార్తలు సామాజిక మాధ్యమంలో చూసి స్పందించి సందర్శించారు. ఉదయం టిఫిన్, ఆహారం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు అనంతరం ఆశ్రమ బాలికల పాఠశాల 2లో విద్యార్థుల రోజు వారి ఆహార పట్టికను పరిశీలించారు. మెను సరిగా పాటించకపోవడంపై హాస్టల్ వార్డెన్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని వార్డెన్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ డుంబ్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరశు రామ్, వైసీపీ అరకు నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జ్ రామ్ పాల్గొన్నారు.

క్లాప్ మిత్రలకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి, జీకే వీధి : మండల పరిధిలోని పలు పంచాయతలలో పనిచేస్తున్న క్లాప్ మిత్రులకు 18 నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,ఆర్ వి నగర్,జీ.కే వీధి,రింతాడ,దామనపల్లి లక్కవరపేట పంచాయితీలకు చెందిన క్లాప్ మిత్రాలు ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయితీలలో పారిశుద్ధ్యంలోపిస్తే సహించలేని పంచాయతీ మండల స్థాయి అధికారులు మా కుటుంబ పోషణ పై మేము ఎదుర్కొంటున్న ఈ 18 నెలల ఇబ్బందులు వారికి గుర్తు రావట్లేదని జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవట్లేదని తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

శుభ్రం చేస్తున్న క్లాప్ మిత్రలు

వంతెనల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - సీలేరు: జికె వీధి మండలం దారకొండ దుప్పిలివాడ పంచాయతీ పరిధిలో గంగవరం, అగ్రహారం వంతెనల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఐటిడిఎ పిఒ చర్యలు చేపట్టాలని గిరిజన సమైక్య జికె వీధి మండల అధ్యక్షుడు పాంగి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 8న భారీ వర్షాలు, వరదల కారణంగా రెండు వంతెనలు కొట్టుకుపోయి రహదారి సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు గ్రామాలతో పాటు గంగవరం అగ్రహారం గ్రామస్తులు నిత్యావసర సరుకులు కొనుగోలు చేయాలన్నా, వైద్యసేవలు పొందాలన్నా రహదారి లేక అనేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. గత ఏడాది వరదలు వచ్చి వంతెనలు రహదారులు కొట్టుకుపోతే అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో వచ్చి పరిశీలించి నిర్మించకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులు ఇతర అవసరాలకు. రహదారి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి వంతెనలు రహదారి నిర్మాణానికి చొరవ చూపాలని కోరుతున్నారు.

పొలిటికల్ జెఎసికి సిపిఎం దూరం

ప్రజాశక్తి- చింతపల్లి

పొలిటికల్ జేసీ కి సిపిఎం దూరంగా ఉంటుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ధనుంజయ్ తెలియజేశారు. ఈనెల 13న చింతపల్లి మండల పొలిటికల్ జేసీ ఏర్పాటు చేసినట్టు కొన్ని పత్రికల్లో వచ్చిందన్నారు. అందులో సిపిఎం కూడా ఉన్నట్లు వచ్చిన వార్తకు ఆయన స్పందించారు. ప్రతి రాజకీయ పార్టీకి ఒక విధానం ఉంటుందని, సిద్ధాంతాల్లో కూడా వ్యత్యాసాలు ఉంటాయని తెలిపారు. అలాంటప్పుడు రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఎలా ఏర్పడుతుందని ఆయన ప్రశ్నించారు. ఇక్కడున్న బిజెపి, టిడిపి, జనసేన అధికార పార్టీలు వారి అభిప్రాయం పై ఒత్తిడి తీసుకురావాలా అన్నారు. 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ ఆక్రమణలు జరుగుతుంటే అదే ప్రభుత్వం సవరించేస్తుందన్నారు.కొన్ని పార్టీలు మతాలు, కులాల పట్ల ఒక విస్పష్టమైన ఎత్తు గడలతో పనిచేస్తున్నాయని, అటువంటి పార్టీలు ఏవో మన అందరికీ తెలిసిన విషయమేనన్నారు. పరిపాలిస్తున్న పార్టీలు ప్రజలకు అన్యాయం చేస్తుంటే కింది స్థాయిలో అవే పార్టీలతో మిగతా పార్టీలు కలిసి రాజకీయ జేసీ ఏర్పాటు చేయడం ఎలా సాధ్యమవుతుందన్నారు. ప్రజా సంఘాల జేసీ ఏదైనా ఉంటాయి తప్ప రాజకీయ పార్టీల జేసీ ఎక్కడ ఉండటం సాధ్యం కాదన్నారు.

హాజరైన ఫోటోగ్రాఫర్లు

ఫోటోగ్రాఫర్ల యూనియన్ సమావేశం

ప్రజాశక్తి - జి.మాడుగుల

ఫోటోగ్రాఫర్ల యూనియన్ సమావేశం స్థానిక రామాలయం వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు జానీ రాజ్, రామ్ మాట్లాడుతూ, మండలంలో ప్రతి ఫోటోగ్రాఫర్ కీ, ఫోటో స్టూడియోలు నిర్వహిస్తున్న వారికి తప్పనిసరిగా ఐడి కార్డులు ఉండాలన్నారు. ఫోటోగ్రాఫర్ మండలంలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఇటువంటి సమస్యలు వచ్చిన అందరూ కలిసి వారి సమస్య పరిష్కరించుకుందామని తీర్మానించారు.మండలంలో ఎక్కడైనా శుభకార్యాల్లో ఐ డి కార్డు లేకుండా ఫోటోలు తీసినట్లైతే అలాంటి వారిపై జరిమానా విధించడం జరుగుతుందన్నారు.ప్రతి నెలా పొదుపు డబ్బులు కట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఆశా వర్కర్ పోస్టులు భర్తీ చేయాలి

డిఎం అండ్ హెచ్‌ఒకు వినతి

ప్రజాశక్తి-పాడేరు:అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఆశా వర్కర్ల పోస్టుల భర్తీ చేసి, సిహెచ్‌డబ్ల్యులను ఆశాలుగా మార్చు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి.సుందరరావు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా.రాధాకృష్ణ కోరారు. ఈ మేరకు ఆదివారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో 124 ఆశా వర్కర్ల పోస్టుల భర్తీ నోటిఫికేషన్ విడుదల చేశారని, ఈ మేరకు జిల్లాలో పాడేరు డివిజన్లో ఉన్న 36 పిహెచ్ సిల పరిధిలో 63, రంపచోడవరం డివిజన్లో 61 ఆశా కార్యకర్తల పోస్టులు మొత్తం 124 ఖాళీల భర్తీ పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు. కొన్ని మండలాలలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ (సిహెచ్ డబ్ల్యు) పని చేస్తున్న గ్రామాలలో ఆశా కార్యకర్తగా వారిని భర్తీ చేయాలని సూచిస్తూ నోటిఫికేషన్ లో పేర్కొన్నారని తెలిపారు.ఆశా కార్యకర్తలుగా గుర్తించపోతే కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గా ఉన్న ఉద్యోగం పోయే పరిస్థితి ఉంటున్నారు. పాడేరు డివిజన్లో వివిధ పిహెచ్‌సిల పరిధిలో పెదబయలు, కించాడ, జిమగుడ, అరకు నగర్, చిట్టంపాడు తదితర గ్రామాల్లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గ్రామాలలో స్థానికంగా ఉండి ప్రాథమిక వైద్యసేవలు అందిస్తున్నారని, వీరంతా 2017 సంవత్సరం నుండి కొనసాగుతున్నారు. వీరు కేవలం 4000 రూపాయలు వేతనం మాత్రమే పొందుతూ, ఎటువంటి రాయితీలు లేకుండా ఆశా కార్యకర్తలతో సమానంగా పని చేస్తున్నారన్నారు. ఆపిడమిక్ సీజన్లోను, కోవిడ్ సమయంలో గ్రామాల్లో పర్యటించి వైద్యసేవలు అందిస్తూ ఉన్నారని పేర్కొన్నారు. గతంలో అనేక మార్లు అధికారులను లను ఆశాలుగా మార్పు చెయ్యాలని వివిధ స్థాయిలో ఆందోళనలు చేశామన్నారు. ఏళ్ల తరబడి పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆశాలుగా గుర్తించాలని కోరారు.

డిఎం అండ్ హెచ్‌ఒకు వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు

శాకాంబరిగా మోదకొండమ్మ

కూరగాయలతో అలంకరిస్తున్న నేతలు

ప్రజాశక్తి పాడేరు:- మన్య ప్రజల ఆరాధ్య దైవం మోదకొండమ్మ అమ్మవారి శాకంబరీ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆషాడ మాంలో ఆలయ కమిటీ నిర్వహించే ఈ ఉత్సవానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ విగ్రహాన్ని కాయగూరలు ఆకుకూరలతో విభిన్నంగా అలంకరించి ప్రత్యేక రీతిలో శాకాంబరీ అవతారంలో దర్శనమిచ్చే అమ్మవారిని భక్తి విశ్వాసాలతో కొలిచి పట్టణ ప్రజలు తన్మయానందం పొందుతారు అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. శాఖ మరియు ఉత్సవంలో భాగంగా ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు ఆలయ కమిటీ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటి బాబు మాజీ జడ్పీ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ మాజీ జడ్పిటిసి ఉషారాణి టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు తో పాటు పలువురు ప్రముఖులు అధికారులు ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు,

నేరాలు ఘోరాలు

లంకెలపాలెం జంక్షన్‌లో మరో ప్రమాదం

- లారీ ఢీకొని మహిళ దుర్మరణం

ప్రజాశక్తి - పరవాడ: జివిఎంసి 79వ వార్డు లంకెలపాలెం జంక్షన్లో రోడ్డు ప్రమాద మరణాలు కొనసాగుతున్నాయి. ఆదివారంరంగనాయకనగర్ కాలనీకి చెందిన దాసరి అదిలక్ష్మి (60) అనే మహిళ రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని అతివేగంగా వచ్చిన లారీ ఢీకొడడం వల్లే మృత్యువాత పడిందని ప్రత్యక్షసాక్షులు అంటున్నారు అందిన సమాచారం మేరకు పరవాడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పటల్‌కు తరలించారు. డ్రైవరును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లంకెలపాలెం జంక్షన్లో ఇటీవల వరుసగా రోడ్డు ప్రమాదాలు, పలువురి ప్రాణాలు పోతుండడంపై స్థానికంగా భయాందోళనలు వ్యక్తమౌతున్నాయి. వేగనియంత్రణతోపాటు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-మధురవాడ : మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు పి.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ సిఐ జి.బాలకృష్ణ తెలిపారు. సిఐ కథనం ప్రకారం... జివిఎంసి 6వ వార్డు పరిధి పి.ఎం.పాలెం, ఆర్‌హెచ్.కాలనీకి చెందిన కోర్లపు లక్ష్మణరావు (40) కొంత కాలం నుంచి కుటుంబ సభ్యులకు దూరంగా నివాసముంటున్నాడు. లక్ష్మణరావు మద్యానికి బానిసై ఏ పని చేయకపోవడంతో భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాల కారణంగా విడివిడిగా నివసిస్తున్నారు. ఆదివారం లక్ష్మణరావు ఆర్‌హెచ్.కాలనీలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్నట్లు తెలుసుకున్న భార్య జయలక్ష్మి వెంటనే అక్కడికి వెళ్లారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు.

గంజాయితో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. వారి నుంచి 34 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అందిన సమాచారం మేరకు ఆనందపురం సిఐ వాసునాయుడు, ఎస్ఐ శివ సిబ్బందితో కలిసి సత్తారు జంక్షన్ సర్వీస్ రోడ్డులో తనిఖీలు చేపట్టారు. అక్కడ మూడు పెద్ద బ్యాగులతో నిలబడి ఉన్న ఇద్దరు పోలీసులను చూసి పారిపోవడానికి యత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగుల్లో 34 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం మండలం, రామునాయుడు గ్రామానికి చెందిన మురిపి గోవిందరావు అలియాస్ గౌతమ్ (36), ఒడిశా రాష్ట్రం, మల్కనగిరి జిల్లా, బలిమీల గ్రామానికి చెందిన బాలుడు ఉన్నారు.

సూపర్ సిక్స్ పథకాల అమలేదీ ?

ఎమ్మెల్యే మత్స్యలింగం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మత్స్యలింగం

ప్రజాశక్తి పెదబయలు : మండల కేంద్రంలో మార్కెట్ యర్డులో ఆదివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. అరకు ఎమ్మెల్యే రెగం మత్యలింగం, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. వైస్సార్సీపీ పార్టీ మండల అధ్యక్షులు మజ్జి చంద్రుబాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే మత్యలింగం మాట్లాడుతూ, ప్రస్తుత ముఖ్యమంత్రి చందబాబు ఊసరవెల్లిలగా మాటల గారడీ చేస్తున్నారన్నారు. మేనిపెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు కాలేదన్నారు. జిఒ 3కు చట్టభద్దత కల్పిస్తానని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నా గాలిలో వదిలేసారన్నారు. బాబు చేస్తున్న మోసాన్ని గడప గపపకు కార్యకర్తలు తీసు కెళ్ళాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్రం లో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. ఆదివాసీ గిరిజనులకు ఉపాధి కల్పించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు మజ్జి చంద్రుబాబు, సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు

మంచి పాలన అందించడమే లక్ష్యం

ఎపిఎస్ ఆర్‌టిసి రీజినల్ చైర్మన్ దొన్నుదొర

ప్రజాశక్తి- అరకులోయ రూరల్:ప్రజలకు మంచి పాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అరకు టీడీపీ ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. అరకులోయ మండలం చినలబుడు పంచాయితీ తురాయిగుడ గ్రామంలో ఆదివారం పంచాయితీ కమిటీ అధ్యక్షులు పాంగి భగత్ రామ్ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో దొన్నుదొర హాజరై గడప,గడప తిరుగుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి ఫలాలు అడిగితెలుసుకున్నారు. గ్రామ మహిళలు మంచినీరు సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకోచ్చారు. సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జన్మభూమి సభ్యులు కిల్లో సుందరమ్మ, టిడిపి నాయకులు కిల్లో సామ్యూల్, గొల్లోరి రాజు, గ్రామ కమిటీ సభ్యులు తాంగుల డోంబ్రు, యూనిట్ ఇంచార్జి వంతల రాజు, స్వాభి ఆనంద్, సింహాద్రి, క్లస్టర్ ఇన్చార్జి నీరజా కుమారి, అరకు అసెంబ్లీ కో ఆర్డినేటర్ బాలు దొర, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న దొన్ను దొర

అవగడ్డ జ్యోతికి అభినందనలు

ప్రజాశక్తి-పెందుర్తి : మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ అవగడ్డ జ్యోతికి పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుంచి తన కుటుంబ సభ్యులు టిడిపిలో పనిచేస్తున్నారని, వారి సేవలను గుర్తించి తనకు పదవి ఇవ్వడంతో పార్టీ పట్ల మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి లోకేష్, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జి, స్థానిక ఎమ్మెల్యే పంచకర్లకు ధన్యవాదాలు తెలిపారు.

అమలుకాని హామీలతో మోసం

ప్రజాశక్తి-సీతమ్మధార : అమలుకాని అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మించిన నాయకుడు దేశంలో లేడని వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు ఆరోపించారు. జివిఎంసి 24వ వార్డులో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో ఎన్నికల ముందు ఇచ్చిన ఏ హామీనీ అమలుచేయలేదన్నారు. చంద్రబాబు చేసే మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కార్యకర్తలకు అండ

ప్రజాశక్తి - విఆర్.పురం: కార్యకర్తలకు వైసిపి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందనిఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాస్ అన్నారు. చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు అధ్యక్షతన చింతరేవుపల్లిలో రెండు పంచాయతీలు రామవరం, చినమ్మట్టపల్లి వైసిపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వైసిపి కార్యకర్తలు ఎవరూ భయపడరని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, రాబోయే రోజుల్లో పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు మేలు, న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి వైసిపి నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. చేసిన అభివృద్ధి ఏమిటి ఏమిటి అని ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ ఎమ్మెల్యే ఎన్.ధనలక్ష్మి అడిగితే సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ 2,200 కోట్లు పోలవరం నిర్వాసితులకు కేంద్రం ఇచ్చింది అన్నారు కదా మరి నిర్వాసితులకు ఎక్కడిచ్చారో చూపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్‌టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కల బాలకష్ణ (బాలు) గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షులు ముత్యాల మురళి, మాజీ మండల కన్వీనర్ పొడియం గోపాలరావు, మహిళల మండల అధ్యక్షురాలు రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, రాజుపేట సర్పంచ్ వడ్డాణపు శారద, మండల నాయకులు పీసా అధ్యక్షులు కోటం జయరాజు, మాడి ముత్యాలరావు, రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము, కోట్ల శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

33వ వార్డు సమస్యలను పరిష్కరించాలి

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు

ప్రజాశక్తి - విశాఖకలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గం 33వ వార్డు హరిజన వీధిలో పారిశుధ్యం పూర్తిగా లోపించిందని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ దారుణంగా ఉందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు ఆరోపించారు. హరిజన వీధి డోర్ నెంబర్ 31-13-35 ఇంటిని అనుకుని ఉన్న కాలువలో నిత్యం మురుగనీరు నిల్వఉండిపోతోందని కాలువ నుంచి మురుగనీరు రోడ్లపై ప్రవహిస్తూ, దుర్వాసన వస్తోందన్నారు. దీనిపై ఫిర్యాదు చేస్తే తాత్కాలికంగా చర్యలు తీసుకుంటున్నారని, కాలువను పూర్తి స్థాయిలో మరమ్మత్తు చేసి శాశ్వత పరిష్కారం చూడాలన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సి, ఎస్టి, సబ్ ప్లాన్ నిధులను దళితవాడల అభివృద్ధికి ఖర్చు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా 33 వ వార్డు దళితపేట సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఐదుగురు మహిళలకు ఎయుటిడిలో ఆశ్రయం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరంలో వివిధ ప్రదేశాల్లో రోడ్లపై తిరుగుతూ, కనిపించిన ఐదుగురు వృద్ధ మహిళలను, వేరు వేరు ప్రదేశాలలో, వేరు వేరు తేదీల్లో పోలీసుల సమాచారంతో రెస్క్యూ చేసి ఎయుటిడి మహిళా షెల్టర్ లో ఇటీవల ఆశ్రయం కల్పించటం జరిగిందని ఎయుటిడి కార్యదర్శి ప్రగడ వాసు మీడియాకు తెలిపారు. కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై రోడ్డు పాలైన వీరిని జ్ఞానాపురం మదర్‌థెరీసా హోంలో చేర్పించడం జరిగింది. వీరిలో కంచరపాలెం కు చెందిన ఆమె దమయంతి (83), ఆరిలోవకు చెందిన లక్ష్మి (75) జాలరి పేట బీచ్ రోడ్డుకు చెందిన రాములమ్మ (80)తో పాటు, పేరు తప్ప ఏమీ చెప్పలేని రుక్మిణి (35), దివ్యాంగురాలు శాంతమ్మ (58) ఉన్నారని తెలిపారు.

హోంనకు చేరుకున్న మహిళలు

ముగిసిన ఆక్వాటిక్ పోటీలు

ఛాంపియన్‌గా విశాఖ, రన్నరప్‌గా ఎన్‌టిఆర్ జిల్లా

రన్నరప్‌గా నిలిచిన ఎన్‌టిఆర్ జట్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ బీచ్ రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పదో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర, బాలికల ఆక్వాటిక్ స్విమ్మింగ్ టోర్నీలో విశాఖపట్నం జిల్లా ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఎన్‌టిఆర్ జిల్లా రన్నరప్‌గా నిలిచింది. రెండు రోజులపాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో అద్భుతంగా రాణించిన విశాఖ స్విమ్మర్లు 15 స్వర్ణ, 27 రజిత, 23 కాంస్య పతకాలతో 179 పాయింట్లు సాధించి ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని సొంతం చేసుకున్నారు. విశాఖతో పోటాపోటీగా రాణించిన ఎన్‌టిఆర్ జిల్లా స్విమ్మర్లు 22 స్వర్ణ, 12 రజిత, 9 కాంస్య పతకాలతో 155 పాయింట్లు సాధించి రన్నరప్ ట్రోఫీని గెలుచుకున్నారు. కృష్ణా జిల్లా తొమ్మిది స్వర్ణ, 10 రజిత, 15 కాంస్య పతకాలతో 90 పాయింట్లు సాధించి తృతీయస్థానాన్ని దక్కించుకుంది. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ వెంకట్రావు, విశాఖ జిల్లా కార్యదర్శి సంతోష్‌శెట్టి, ఇతర ప్రతినిధులు ఎన్.విజయకుమార్ ఆర్.విజయ్‌కుమార్ విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు.

విజేతగా నిలిచిన విశాఖ జట్టు

వ్యక్తిగత విజేతలు వీరే..

గ్రూప్-3 బాలుర విభాగంలో బలంగా స్వామినాయుడు (ఏలూరు), బాలికల విభాగంలో యామర్తి పార్ధవి (కృష్ణ), గ్రూప్ - 2 బాలుర విభాగంలో బి.పృథ్వీరాజ్ (ఎన్‌టిఆర్), బాలికల విభాగంలో యానా జైన్ (ఎన్‌టిఆర్) వ్యక్తిగత ఛాంపియన్లుగా నిలిచి పతకాలను అందుకున్నారు. గ్రూప్-1 బాలుర విభాగంలో జక్క గణేష్ (విశాఖపట్నం), పి.అవినాష్ (శ్రీకాకుళం), సుగాలి కార్తికేయ (అనంతపురం), బాలికల విభాగంలో ఎన్.పావని సరయు (ఎన్‌టిఆర్) వ్యక్తిగత ఛాంపియన్ అవార్డులు అందుకున్నారు

విశాఖలో భారీగా విదేశీ మద్యం పట్టివేత

- ఒకరి అరెస్ట్, 220 మద్యం బాటిళ్ల స్వాధీనం

ప్రజాశక్తి , ఎంవిపి కాలనీ : విశాఖ నగరంలో అక్రమంగా విదేశీ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని ఎక్సైజ్‌శాఖ సూపరిండెంట్ ఆర్.ప్రసాద్ తెలిపారు. ఆదివారం పిఠాపురం కాలనీలోని సీతమ్మధార ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా అందిన సమాచారం మేరకు శనివారం సాయంత్రం లలితనగర్‌లోని ఒక అనుమానిత వ్యక్తిని విచారించగా అతడి వద్ద నాలుగు బాటిళ్లు విదేశీ మద్యం లభించిందని అతడు తమిళనాడుకు చెందిన తిరుపతి వెంకటేశ రామయ్యపిళ్లైగా గుర్తించామన్నారు.

అతడు లలితానగర్‌లోని ఒక ఇంటిని కాస్మెటిక్స్ వ్యాపారం చేస్తానని అద్దెకు తీసుకుని ఆ ఇంటిలో విదేశీ మద్యం డంప్ చేసి విక్రయిస్తున్నట్టు గుర్తించామన్నారు. అతడి ఇంటిలో సోదాలు నిర్వహించగా 34 విదేశీ బ్రాండ్లకు చెందిన 220 మద్యం బాటిళ్లు లభించాయని వీటి మార్కెట్‌ధర సుమారుగా రూ.15-18 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఈ మద్యం అసలైనదా లేదా ఏదైనా కల్తీ జరిగిందా అనే విషయంపై నిర్ధారణకు వచ్చేందుకు ఇప్పటికే కొన్ని శాంపిళ్లను ల్యాబ్‌కు పంపించామని ఆయన తెలిపారు. అతని వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనం, రూ.4300 నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని ముద్దాయిపై గతంలో నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్

స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

పెరిగిన ఎర్నిమాంబ ఆలయ ఆదాయం

ప్రజాశక్తి - విశాఖకలెక్టరేట్ : జ్ఞానాపురంలో ప్రసిద్ధి చెందిన ఎర్నిమాంబ ఆలయ ఆదాయం బాగా పెరిగిందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి డి.వి.ఎస్ సురేష్‌బాబా మీడియాకు తెలిపారు. ఆలయ ఇఒగా తాను బాధ్యతలు చేపట్టే నాటికి ఆలయ వార్షిక ఆదాయం రూ.81 లక్షల 46 వేల 487 ఉండగా నేడు అది రూ.2 కోట్ల 62 లక్షల 74,536కు పెరిగిందని తెలిపారు. జ్ఞానాపురం, అచ్చియ్యమ్మపేట గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఆదినారాయణ, నారాయణ, శ్యామ్‌సుందర్‌రెడ్డి, అచ్చియ్యమ్మపేట గ్రామ అధ్యక్షుడు సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంజిఎం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

- కొత్త కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : డాబాగార్డెన్స్‌లో మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల (ఎంజిఎం) పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. 1976 నుంచి 1980 వరకు చదివిన 50 మంది పదో తరగతి విద్యార్థులంతా ఒక చోట కలిసి సరదాగా గడిపారు. పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి.ఎన్.మూర్తి నివాసంలో కలిసిన వీరంతా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాటి మధుర స్మృతలను గుర్తు చేసుకున్నారు. సేవా కార్యక్రమాలను కొనసాగించే నిమిత్తం పూర్వ విద్యార్థులంతా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎం.సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా బాలకృష్ణారెడ్డి, కోశాధికారిగా పెంకోట సత్యనారాయణ ఎన్నికయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షునిగా డి.ఎస్.ఎన్.గుప్తా కొనసాగుతారు. కన్వీనర్ నీలాపు రమణారెడ్డి, మీడియా ఇన్‌చార్జి మణిరామ్, కూర్మేష్, మార్కండేయ శర్మ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన గాయక సంఘ నూతన కార్యవర్గ సభ్యులు

కళాకారుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : స్వర్ణాంధ్ర విశాఖ గాయని గాయకుల సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం శనివారం సాయంత్రం డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. చైర్‌పర్శన్‌గా కె.ఇందిరా ప్రియదర్శిని, అధ్యక్షుడిగా మహ్మద్‌ఖాన్, ప్రధానకార్యదర్శిగా కె.వీరేంద్ర యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.త్రినాథరావు, ఉపాధ్యక్షులుగా కె.వినయ్‌ప్రకాష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బొట్టా నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా గంటి నాగేశ్వరరావు, మహిళా విభాగ అధ్యక్షురాలిగా మను పల్లా, కోశాధికారిగా శ్యామ్ సుందర్, లీగల్ ఎడ్వయిజర్‌గా ఎస్ఎస్ఎన్ రాజు ప్రమాణ స్వీకారం చేశారు. కళాకారుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని అధ్యక్ష, కార్యదర్శులు ఖాన్, వీరేంద్ర చెప్పారు. కళాకారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

ప్రజాశక్తి -గాజువాక : చదరంగం క్రీడ దినోత్సవం సందర్భంగా ఛాంపియన్స్ అకాడమీ కోచ్ పట్నాల శివ ఆధ్వర్యాన వికాస్‌నగర్‌లో ఆదివారం చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను అంతర్జాతీయ క్రీడాకారిణి, హైకోర్టు న్యాయవాది అండిబోయిన లక్ష్మి, వార్డు కార్పొరేటర్ కేబుల్ మూర్తి, ఎపి పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అండిబోయిన అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చదరంగంలో విజ్ఞాన పరిజ్ఞానం ఉండాలన్నారు. ఈ క్రీడల వల్ల పిల్లల్లో పోటీతత్వం పెరిగి చైతన్యవంతంగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో అండిబోయిన శ్రీను, బత్తిన రాము, పట్నాల నాగేశ్వరరావు, క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.